# ఈ బ్రతుకులింతేనా



రచన: "రాధేయ."

రెండ్రోజుల నుంచీ పస్తులుంటున్నా బాబయ్యా! ధర్మం సెయ్యండి బాబూ దిక్కులేనోణ్ణి అంటూ విలపిస్తూ అర్థిస్తూండే ఆమనిషిని చూశాడు సుధాకర్.

అంతే భళ్లున వాంతికి వచ్చేటట్లయింది అప్పుడే హోటల్లో ప్రెష్‌గా చేసిన టిఫిను కడుపులో దేలినట్లయింది. ఇంకొకడైతే మాత్రం లాగి చెంపవాయించేవాడు కాని కాని ఆమనిషిని చూస్తేనే అసహ్యంగా వుంది. అతనలాగే దీనంగా చూస్తూండే జాలి మంట భావమేదో తనలో మెదులుతున్న ఆ రూపాన్ని చూడాలంటేనే భయంగావుంది. ఆ రూపం చూశాక ఎందుకో అతనికి ధర్మం చెయ్యాలనిపించ లేదు. చటుక్కున వెనక్కితిరిగి మారుమాట్లేక వెళ్ళిపోయాడు సుధాకర్.

కొందరికి ఆశ్చర్యంగా వున్నా అతనికిదేం క్రొత్త కాదు. తన్నుచూసి ప్రతివాడూ అసహ్యించుకోవడం, చీదరించుకోవటం ఇంకా బయటికి గెంటించటం లాంటివి నిత్యజీవితంలో తనకు మామూలే! జాలిపడే ధర్మం చేశే ధర్మాత్ములు నూటికి ఏ ఒక్కరో వుంటారు మిగతావారంతా తిట్లు, చీదరింపులే ప్రసాదిస్తూంటారు చిరిగి పీలికలై గాలికి రెపరెపలాడే చొక్కా స్నానంచేసి ఎన్ని నెలలైందో గానీ మురికి పేరుకొని అసహ్యంగా కన్పిస్తూన్న శరీరాన్ని పూర్తిగా కప్పలేక కుష్టువ్యాధి ముదిరి చేతులకాళ్ళ వ్రేలి చివరకు సగభాగాలు హరించిది. వాటిపైన చీమూనెత్తురుల మరకలు ఈగలకు బ్రహ్మాండమైన విందు కలుగ జేస్తున్నాయి. వ్యాధి తీవ్రరూపం దాల్చించి. తైల సంస్కారం లేని జుట్టు మరింత దుమ్మును నిల్వడించుకొని పిడచక కట్టుకొని వుంది, అన్నిటికీ మించి ఆవేదన నిరాశలకు ప్రతిరూపాలుగా తనకళ్ళు వస్తూ అర్థిస్తూంటే చీదరించుకొనిపోయే వారేగాని అయ్యో పాపం అని జాలిపడే ఘనతే తీరాయె! రాత్రి పొద్దుపోయేసరికల్లా గూట్లు చేరుకొనే గువ్వల్లు మష్టివాళ్ళంతా ఊరిచివర సత్రంలోనికి చేరుకుంటూరు. పగలంతా తాము చేసిన ఘనకార్యాలలూ సంపాదించిన ధాన ధర్మాలను గూర్చి చెప్పుకొని కొంత సేపు సినిమా పాటల రాగాలతో కూనిరాగులు తీస్తూ ఆఖరికి ఈ మధ్యా ప్రపంచంలో మనంనామ మాత్రులమే, చేసేది చేయించేది ఆ పరంధాముడే అందుకే ఇహలోక సౌఖ్యాలకు భ్రమచెంది మన బ్రతుకులను అపవిత్రం చేసుకోకూడదు ఆ తరువాత పరలోకంలో మనం ఆ పరమాత్ముని చేత కఠినంగా శిక్షింప బడవలసివస్తుంది అన్ని జన్మలలో కెల్ల ఈ జన్మ ఉత్కృష్టమైనది, అంటు వేదాంతంలోనికి పోయి అల్లే నిద్రలోకి జారుకోవటం మురి వారి దిన చర్యలో ఆఖరి అంశం.

♦ ♦ ♦

ఏరా ఈరిగా ఇయాలేంటి బలే జోరుగా వుండావ్ మా బాగా సెయ్యి తగిలిందేమిటి? ఈరిగాని సంతోషాన్ని చూసి తంబుర ప్రక్కన పెట్టి అడిగాడు రాందాసు.

ఆ ఏదోలే గురూ మీ దయవల్ల ఇయాల బాగునే గడిసింది అన్నాడు చిల్లరపైసల్ని లెక్కపెడుతూ.

ఆ గుంపులో అందరికన్నా కాస్త పెద్దవాడు అనటంవల్ల రాందాసును అందరూ గురువు అని పిలుచుకొంటూరు.

ఏందిరా ఈరిగా పైసల్ని లెకెట్టుతున్నావ్ ఎంతొచ్చిదేంటి అంటూ ప్రవేశించాడు పాముల నాడించే పోలయ్య.

ఆ ఏదోలేరా ఇంతకూ ఇయాల నీ ఆదాయమెంతో అని యెదురు ప్రశ్న వేశాడు ఈరిగాడు.

ఈ రోజు బాగు లేదురా! ఊరంతా తిరిగి తిరిగి చచ్చినా మా బుజ్జి గాడికి (పాము) పాలకుసరి పోతుంది మిగిలేది లేదు కాని కడుపునిండా కూడు దొరికింది అన్నాడు కడుపును చేత్త రాసుకుంటూ.

ఈకాలంలో కడుపారా కూడు దొరికితే సాలదా పోలయ్య అంటూ రంగంలోనికి వచ్చాడు చంద్రిగాడు.

పాసాలంగా ఇయాల నూడుసాతడాకా బతే కాన్సు కొట్టేశాను కాని సిటికెలో జారిపోయింది. ఆ ముసలి పీనుగని డొక్కలో పొడిచి ఖూనీ చేయాలనిపించింది అంటూ ఆగి అందరి మొగాల్లోకి చూశాడు మల్లగాడు తనఘనతను చెప్పడానికై.

ఏం జరిగిందిరా అన్నారంతా నోళ్ళు తెరుచుకొని.

మామూలుగానే ఇయాల గూడా రైలువచ్చే ఏలకు టేషనుకు ఎళ్ళి అడావుడిగా తిరిగే సరికల్లా రైలు వొచ్చేసింది. అంతా ఒరుకుపరుగులతో పెట్టెలలో పరిగెత్తుతుంటే నేనూ ఓ పెద్దమనిసెంట ఎళ్ళాను డీకొట్టి పర్సు లాగేశాను. బయటకొచ్చి చూసుకుందుగదా అందులో ఆకులు, సున్నం, పొగాకు వుంది లేదనకుండా దూపాయివుంది. ఒకే కోపమొచ్చేసింది కాని అప్పటికే రైలు ఎళ్ళిపోయింది. ఇయాల మంచి కాన్సు పోయింది గురూ.

ఓరినీ దొంగ ఎదవా! ఎంత పని చేసినావురా అంటూ అంతా మల్లగాని వీపు చరిచారు. ఇంతలో తూలుకుంటూ కాళ్ళీడ్చుకుంటూ ఆ సత్రంలోకి ప్రవేశించాడు కుష్టరోగంతో బాధపడుతున్న చలమయ్య.

ఆ రోజు కూడా ఏమీ దొరకలేదు రెండ్రోజుల నుండీ కడుపు కాలిపోతుంది అంతా విదిలించి కొట్టేవాళ్ళే.

ఇలా ఎన్ని రోజులు పస్తులలో గడపాలో, కాళ్ళు చేతులుండి పదాలు మార్చే వాళ్ళకేకాలం కాని వాలాంటోళ్ళకు కూటికి కూడా గతిలేదే భగవంతుడా! నన్నెందుకురా పుట్టించినావ్ అందరూ చీదరించుకొని ఎలేస్తుంటే నేనెట్టా బతకమంటావ్ అంటూ తన బతుకును తిట్టుకుంటూ గోడకు చేరగిలపడుకున్నాడు చలమయ్య. కాని కడుపులో కాలుతూంటే నిద్రెలాపడుతుంది? సమావేశమైన అణింపు తనపైన విసరుతున్న హేళనలు, వ్యంగాలు వింటూ అలాగే పడుకున్నాడు చలమయ్య.

ఓరేయ్ ఆ కుష్ఠురోగికి ఇయాల గూడా కడుపు ఖాళీగావున్నట్లుందిరా పాపం! అన్నాడొకడు వెక్కింపుగా

ఆ వానిమొగం వాడి కెవడు వేస్తారా పైసలు దూరంగా తరిమికొట్టక.

అంటూ మరొకొని ఈసడింపు.

ఎందుకురా ఆపాడు బతుకు? దానికంటే చావే నయం అన్నాడింకొకడు జడ్జిలా తీర్పునిస్తూ.

(4)


# "SELEKT"

**Motors and Pumps**

IS. 235



For :-- EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE




Manufactured by :

# CHITRA INDUSTRIES

COIMBATORE - 641005.

Grams : "SELECT PUMP" Phone : 24548

: సేల్స్ బ్రాంచ్ :

## చిత్రా ఇండస్ట్రీస్

5-1-446, రాణిగంజ్

సికిందరాబాద్-3 (ఎ.పి.) ఫోన్ : 77876

డిస్ట్రిబ్యూటర్స్ :

## లక్ష్మి ఏజెన్సీస్

రాణిగంజ్ : : సికిందరాబాద్-3

చావేనయం ... చావేనయం. ఈమాటలే మారు మ్రోగుతున్నాయి చలమయ్య చెవుల్లో.

♦ ♦ ♦

ధర్మం సెయ్యండి బాబూ, మూడురోజుల నుంచీ పస్తులుంటున్నా బాబయ్యా! ఛీ...ఛీ...అలా దూరంగా వెళ్ళు. ధర్మం ఒకటే నీ మోహానికి అంటూ దూరంగా తోలిగాడొక సూట్ వాలా. ఈడియెట్, గెటవుట్ అంటూ ఓ పాపువాని ఘర్జన. ఆకలి బాబయ్యా కాస్త అన్నం పెట్టించండి చచ్చి మీ కడుపులో పుడతాను... అరేయి ఆ వెధవను లోనికి రానివ్వకు బయటికి తోసేయి అంటూ ఆజ్ఞాపించాడు ఓ హోటల్ ప్రొప్రైటరు. మారు మాట్లాడకుండా తానే బయటికి నడిచాడు చలమయ్య. పస్తులున్నా బాబయ్యా, దయనూపండి దిక్కులేనోణ్ణి!...పస్తులుండకపోతే ఎక్కడన్నా పడి చావు...ముందిక్కడనుంచి వెళ్ళిపో...ఇలా ప్రతివాడి నోటినుండి వినవస్తూన్న సూటిపోటి మాటలు తనగుండెల్లో ముల్లుల్లు గుచ్చుకుంటున్నట్లున్నాయి. నడవటానికి అడుగులు తడబడు తున్నాయి. నాలుక పిడచ కట్టుకొని పోతున్నది. ఈగలు రయిమని మూగుతూ, గాయాలను మరింత బాధ పెడ్తున్నాయి.

ఇలాగైతే నేను ఎక్కువకాలం బ్రతకలేనేమో అనుకున్నాడు మనసులో. అవును అందరి మాటల్లో నిజం లేకపోలేదు ఇట్లా ఎంతకాలం పస్తులతో బ్రతకాలి? ఈ బ్రతుక్కంటే ఒక్కసారే చచ్చేది మేలుగదా అన్న తలంపుకు రాగానే వొళ్ళంతా గగుర్పొడించింది.

మెయిన్ బజారు. వివిధ వాహనాల రొద, కాని తనకేం వినపించలేదు, తనధ్యాస లోపించలేదు, పరాకుగా రోడ్డుకడ్డంగా నడుస్తున్నాడు. కారులు, బస్సులు హారన్ వినిపించలేదు. మరుక్షణం ఒక లారీ అతన్ని నెత్తురు మడుగులో ముంచి యథేచ్ఛగా వెళ్ళిపోయింది. చలమయ్య మిగిలివున్న రక్తం రోడ్డు నిండా పెదజల్లబడింది.

క్షణం సేపు రాకపోకలు స్థంబించినా తరువాత యథేచ్ఛగా విహరింపసాగాయి. అనుకోకుండా తన్ను వరించిన ఈ అదృష్టానికి చలమయ్య ఎంత మురిసిపోయాడో ఆ పరమాత్మునికే తెలియాలిగాని, నిరంతరం అతణ్ణిద్వేషించి చీదరించుకునే ఈ మనుషులకేమి తెలుసు?

♦ ♦ ♦

ఏమండి ఇంకొంచెం కూర వడ్డించనా? ఏమిటి అలా వున్నావ్ జానకి అన్నాడు జానకిని ఆశ్చర్యంగా చూస్తూ సుధాకర్. మౌనమే సమాధాన మైంది. రా! కూర్చో ఇద్దరంకలిసి భోంచేద్దాం అంటూ చెయ్యి పట్టిలాగాడు. నాకేం బాగాలేదండి! ప్లీజ్. నాకీరోజు అన్నం వద్దు అంటున్న జానకి కళ్ళనుండి నీటిని చూసి కలవర పడ్డాడు సుధాకర్.

అరరే చేసిందంతా మిగిలిపోదూ? పోనీ కొంచమైనా తిని మిగిలింది ఏ భిక్షుగానికో వేస్తే సరిపోదా? వద్దండి ఇవాళ నేను తినలేనండి, అంతే! అని అతని నుంచి చెయ్యి వదిలించుకుంది. మై స్వీట్ జానకి ఎందుకు బాధ పడతావ్, ఇంతకూ ఏం జరిగిందో నాకు చెప్పలేవా?

ఎందుకో విషయం చెప్పలేకుండా ఉండలేలనని పించింది జానకికి. ఈ రోజు ఎవడో కుష్ఠురోగి అన్నం పెట్టమని చాలా బ్రతిమాలాడు పాపం! చూసేసరికే నా ఒళ్ళు గగుర్పొడిబడి లేదని కసరికొట్టాను, అంతలోనే అతను లారికి గుద్దుకుని ప్రాణాలు కోల్పోయినాడు. ఆ దృశ్యం తలచుకుంటె నా గుండె నీరైపోతుందండి, అని సుధాకర్ గుండెల్లో మోము దాచుకుని వెక్కివెక్కి ఏడ్వసాగింది జానకి.

ఎవరు? అసహ్యంగా...బంపిరిగా ఉన్నాడు కదూ? అన్నాడు సుధాకర్. అవునండీ అచ్చం అతనే! మైపూర్ జానకి! నేనూ నిలాగే వాడిని ఎన్నోసార్లు విగిలించి కొట్టాను, ఇలా నిసాలాంటివాళ్ళు ఎంతమందో రోజూ వాణ్ణికసురుకుంటూ వున్నారు జానకి! మనం క్షుంతవ్యులం, అతని దృష్టిలో మనం మానవత్వం కోల్పోయిన దానవులు! అంతే భగవంతుడే అతని బాధ చూడకుండా తన వద్దకు పిల్చుకున్నాడు అని జానకిని సమాధాన పరచాడు.

కథాంజలి
[చక్కని కథల మాస పత్రిక]
స్థాపితం 1938.
విడి ప్రతి ... 40 పైసలు
సంవత్సర చందా ... రూ. 7-50.
(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
నేడే చందాదారలుగా చేరండి.
అన్ని హెగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.